ఆటోవాలా.. ఆనందహేల

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు వాహనమిత్ర పథకం ద్వారా ప్రతి ఏడాది రూ. 10 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేస్తున్న సీఎం జగన్ పేదల కష్టాలు తెలిసిన మనిషి అంటూ ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు కొనియాడుతున్నారు.

- ఐదో విడత నగదు జమతో ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల హర్షం
- పేదల కష్టం తెలిసిన మనిషి సీఎం జగన్ అంటూ మన్నన


ఆటో డ్రైవర్లతో 33వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గోపీకృష్ణ, భీశెట్టి రాజు

అల్లిపురం : కుటుంబ పోషణకు ఆటో, ట్యాక్సీ నడిపే డ్రైవర్లకు అండగా నిలిచేందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి 'వాహనమిత్ర' పథకం అమలు చేస్తున్నారు. వరుసగా ఐదవ ఏడాది కూడా లబ్ధిదారులకు ఇటీవల నిధులు విడుదల చేశారు. నేరుగా వారి ఖాతాల్లోకి నగదు జమ చేసి డ్రైవర్ల మోముల్లో చిరునవ్వులు పూయించారు. ఈ పథకం ద్వారా వచ్చిన నగదుతో వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించుకోవాలని, ఎంతో మంది ప్రయాణికులకు సేవలు అందించే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సీఎం జగన్ హామీ ఇచ్చారు. దీంతో ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం గత ఐదు విడతలుగా విడతకు రూ.10 వేలు చొప్పున ఇప్పటి వరకు రూ.50 వేలు ఒక్కో డ్రైవర్‌కు అందజేశారు. గత ఆగస్టులో ఆటో, ట్యాక్సీ డ్రైవర్లను వాహనమిత్ర పథకానికి ఎంపిక చేసేందుకు వలంటీర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని ఆరు దశల్లో పరిశీలన చేసి అర్హులైన వారిని ఎంపిక చేసి నగదు జమ చేశారు.

అన్న మాట ప్రకారం..


ఐదు విడతలుగా ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాహనమిత్ర పథకాన్ని నిరంతరాయంగా అమలు చేశారు. పాదయాత్రలో చేసిన వాగ్దానాన్ని మరిచిపోకుండా అమలు చేస్తున్న సీఎంకు ధన్యవాదాలు. – రంధి గోపీకృష్ణ, 33వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు

ఎంతో ఉపయోగపడుతున్నాయి..


వాహనమిత్ర డబ్బులు వేణ్నీళ్లకు చన్నీళ్లుగా ఎంతో ఉపయోగపడుతున్నాయి. గతంలో ఆ డబ్బులు కూడా ఉండేవి కావు. మా కష్టాల గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు.
– పి.నాగరాజు, ఆటో డ్రైవర్

మనసెరిగిన మారాజు..


పేదల కష్టాలు తెలుసుకుని, వారి మనసెరిగిన మారాజు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. ఆయన తోబుట్టువులా మాకు సాయపడుతున్నారు. అవి తీరేందుకు తన వంతు సహకారం అందించి మాకు ఆపద్బాంధవుడిగా మారారు. ఆయనకు కృతజ్ఞతలు.
– ఎస్.సత్యం, ఆటో డ్రైవర్

వరుసగా ఐదోసారి ..


నాకు వరుసగా ఐదవ సారి వాహనమిత్ర పథకం కింద రూ.10 వేలు పడ్డాయి. గత నాలుగు విడతలుగా జమైన డబ్బుతో నా వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకున్నాను. సహకరిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ధన్యవాదాలు.
– జి.రమేష్, ఆటో డ్రైవర్

ప్రజల చెంతకే వైద్యం

- అదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం
- 33వ వార్డులో చురుగ్గా కొనసాగిన కార్యక్రమం


అమ్మవారివీధిలో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పిస్తున్న రంధి గోపి తదితరులు


గౌరీవీధిలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై అవగాహన కల్పిస్తున్న బొడ్డేటి ప్రసాద్ తదితరులు


దొండపర్తిలో మహిళను పరీక్షిస్తున్న ఆరోగ్య సిబ్బంది

అల్లిపురం : ప్రజల చెంతకే వైద్యం జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. 33వ వార్డులో చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. దీంట్లో భాగంగా వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, కన్వీనర్లు, వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు.

వుడ్‌యార్డ్ సచివాలయం పరిధిలో..
అమ్మవారివీధిలో ఇంటింటి సర్వేలో భాగంగా వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు పాల శ్రీహరి రెడ్డి, ఆడారి వెంకట మహేష్, భీశెట్టి రాజు, ఏఎన్ఎం తులసి, ఆశ వర్కర్‌తో వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవగాహన కల్పించారు. త్వరలో జరగనున్న వైద్య శిబిరాన్ని కుటుంబంలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు.

గౌరీ వీధి సచివాలయం పరిధిలో..
వలంటీర్ నాగలక్ష్మి, ఆశ వర్కర్ పార్వతి, సూపర్‌వైజర్ రాజు, వైద్య సిబ్బందితో కలసి వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్ మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

దొండపర్తిలో..
సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి బీపీ, షుగర్, బ్లడ్, యూరిన్, డెంగ్యూ, మలేరియా టెస్టులు చేసి టోకెన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మహా అన్నదానాలు


ఓంకార్ యూత్ నిర్వహించిన అన్నసమారాధనలో బత్తిన నాగరాజు


29వ వార్డు ఆంథోనీనగర్‌లో అన్నసమారాధనను ప్రారంభిస్తున్న మన్యాల శ్రీనివాస్

డాబాగార్డెన్స్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధనలు కొనసాగుతున్నాయి. 31వ వార్డు సింగ్‌హోటల్ జంక్షన్ వద్ద ఓంకార్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన అన్న సమారాధనలో వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు పాల్గొని ప్రారంభించారు. 29వ వార్డు ఆంథోనీనగర్‌లో యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, ఆంథోనీనగర్ యూత్ బాయ్స్ పాల్గొన్నారు.

వినాయక మండపాలకు విరాళాలు


అశోక్‌కుమార్ బృందానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్న సీతంరాజు సుధాకర్

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 37వ వార్డు కార్పొరేటర్, స్థాయీ సంఘం మాజీ సభ్యుడు చెన్నా జానకీరామ్ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ నాయకుడు సీతంరాజు సుధాకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో నిర్వహిస్తున్న పలు వినాయక మండపాలకు సీతంరాజు సుధాకర్ ఆర్థిక సాయం చేశారు. మీసాల అశోక్‌కుమార్ బృందానికి రూ.20 వేలు, వెంకటలక్ష్మి బృందానికి రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి ఆకుల యేసు, వార్డు మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రెయ్యి రేవతి డేవిడ్‌రాజు, కాసారపు వాసు, రోజా, రమణి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు చీరల పంపిణీ


కేజీహెచ్‌లో గర్భిణులు, బాలింతలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్

మహారాణిపేట : కేజీహెచ్ గైనిక్ వార్డులో నిరుపేద గర్భిణులు, బాలింతలకు మంగళవారం హిమ హ్యూమనిటేరియన్ అసోసియేషన్, శ్రీలక్ష్మి గణపతి సప్లయర్స్ ప్రతినిధులు సంయుక్తంగా చీరలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వాటిని మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. కేజీహెచ్‌కు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. హిమ సంస్థ చైర్మన్ బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కూడా రోగులకు అనేక సేవలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పైలా సన్నిబాబు, సంస్థ గౌరవ అధ్యక్షుడు నరవ రాంబాబు, విఘ్నేష్ ఇన్ఫో అధినేత డాక్టర్ సిరగడం సురేష్, శ్రీలక్ష్మి గణపతి సప్లయర్స్ అధినేతలు ఎన్.రవి, వెంకట్, కె.వెంకటరమణ, బి.టి.మూర్తి, హిమ ఫౌండర్ టీవీడీ దాస్, లక్ష్మణ్ సింగ్, జీవీ హరి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు ముద్దాడ రమణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ పేట పోలీస్ స్టేషన్‌లో శుచీ శుభ్రత


ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బొండాలలో ఉన్న లార్వాలను చూపిస్తున్న బయాలజిస్ట్ సాంబమూర్తి

అల్లిపురం : ఎంఆర్ పేట పోలీస్ స్టేషన్‌లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.రమణమూర్తి చేసిన ఫిర్యాదు మేరకు జీవీఎంసీ సిబ్బంది మంగళవారం శుచి, శుభ్రత చేపట్టారు. దీంట్లో భాగంగా జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఉన్న పాత టైర్లు, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ కవర్లలో దోమల లార్వాలు కనిపించడంతో వాటిని శుభ్రం చేయించారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ప్రతి గదిలోను, బయట యాంటీ లార్వా మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

జయలక్ష్మికి గురుపీఠ హిందీ సేవా పురస్కారం


జయలక్ష్మిని సత్కరిస్తున్న గురుపీఠ సమితి సభ్యులు

కంచరపాలెం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల హిందీ విభాగాధ్యక్షులు డాక్టర్ పిసిపాటి కామేశ్వరి జయలక్ష్మికి గురు పీఠ పురస్కారం లభించింది. తెనాలిలోని బోయపాటి గురు దంపతుల గురు పీఠ సమితి నేతృత్వంలో డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి చేతుల మీదుగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ విశాఖలో చేపట్టిన హిందీ సాహిత్య సేవా కార్యక్రమాలు ఇంత గుర్తింపు తేవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం డాక్టర్ జయలక్ష్మిని సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి డాక్టర్ ఈలప్రోలు శ్రీనివాస్‌రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలి

సీతమ్మధార : కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేసి, అతని తనయుడు అషితోమిశ్రాను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిల పక్ష కార్మిక సంఘాలు, రైతులకు మద్దతుగా జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన రైతులపై లఖింపూర్ కేరీలో కేంద్ర సహాయ మంత్రి అజయ్‌మిశ్రా తనయుడు అషితోమిశ్రా అమానుషానికి పాల్పడ్డారని అన్నారు. రైతులపై కారు ఎక్కించి వారి ప్రాణాలు తీశాడని తెలిపారు. అతనికి కఠినశిక్ష పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేఎస్‌వీ కుమార్, పడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు చెల్లుచీటీ


సమావేశంలో మాట్లాడుతున్న సీహెచ్ నర్సింగరావు

సీతమ్మధార : కార్మిక వ్యతిరేక విధానాలను అఖిల పక్ష కార్మిక సంఘాలు ఐక్యంగా తిప్పికొడతాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు అన్నారు. అక్టోబర్ 3వ తేదీన వరల్డ్ ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నర్సింగరావు మాట్లాడుతూ నాడు లెనిన్ ఇచ్చిన నినాదాంతో ప్రపంచ కార్మికవర్గం ఐక్యంగా పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీకుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జిల్లా అధ్యక్షుడు మన్మథరావు, పి.వెంకటరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం వినతి


కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

మహారాణిపేట : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకంలో భాగంగా ప్రతి వారికి ఇల్లు ఇవ్వాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కోరారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గతంలో దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గంలో 1214 మందికి అనకాపల్లి సత్యనారాయణపురంలో ఇళ్లు కేటాయించి మళ్లీ రద్దు చేశారని, ఇల్లు, స్థలం రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వారికి స్థలమైనా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి


గణపతి ఉత్సవాలకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

మహారాణిపేట : జీవీఎంసీ 37వ వార్డు జబ్బరతోటలో సర్దార్ భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్ధి వినాయక అనుపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రూ. 5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఇక్కడ నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన మాట్లాడుతూ 2018–23 వరకు మునిగిపోయిన బోట్లకు, పూర్తిగా మరమ్మతులకు గురైన వాటికి నష్టపరిహారం చెల్లించాలని మత్స్యశాఖ కమిషనర్‌ను కోరారు. డాక్‌లోకి వెహికల్స్‌ను అనుమతించాలని పోర్టు చైర్మన్‌ను వాసుపల్లి కోరారు. ధరలకు అనుగుణంగా మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీ ఆయిల్‌ను పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అసోసియేషన్ సభ్యులు వీరన్న, బర్రి కొండబాబు, మున్నాం బాలాజీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నొల్లు పోతుస్వామి, సన్యాసిరావు, వెంకటలక్ష్మి, సాగర్, అరుగుల రాజు, రామరాజు, చింతకాయల వాసు, అచ్యుత్, ధనరాజు, మత్స్యశాఖ జేడీ విజయ, ఎఫ్‌డీవో ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..
జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డు లక్ష్మీ టాకీస్ వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆశ వర్కర్లుగా కళా ఆసుపత్రిలో అప్రంటిస్ చేయడానికి అవకాశం కల్పించాలని కోరడంతో ఎమ్మెల్యే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పచ్చిరిపల్లి రాము, 38వ వార్డు ప్రెసిడెంట్ సన్యాసిరావు, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ దిలీప్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోనిదేవా, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, ఎర్రబిల్లి ప్రభాకర్, మూర్తి, కృష్ణ, సురేష్, శ్యామ్, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుపల్లికి ధన్యవాదాలు


ఎమ్మెల్యే వాసుపల్లికి వేంకటేశ్వరస్వామి చిత్రపటం అందజేస్తున్న వెంకట రమణారెడ్డి, బాపు ఆనంద్

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గంలో తనను ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు నీలాపు వెంకట రమణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. తన పదవిని నిబద్ధతతో నిర్వహిస్తానని ఎమ్మెల్యేకు తెలిపారు. పార్టీ పటిష్టతకు సాయశక్తులా కృషి చేసి వచ్చే ఎన్నికల్లో విజయానికి కష్టపడాలని ఎమ్మెల్యే వాసుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో బాపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ నాగమ్మకు ఆర్థిక సాయం


వలంటీర్ నాగమ్మకు నగదు అందజేస్తున్న కోడిగుడ్ల శ్రీధర్

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం నికోలస్ వీధిలో నివాసం ఉంటున్న సొండి నాగమ్మ వలంటీర్‌గా సేవలందిస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను వైఎస్సార్‌సీపీ జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ మంగళవారం పరామర్శించారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ అందజేసిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని కోడిగుడ్ల శ్రీధర్, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ వేళంగిణిరావు నాగమ్మకు అందజేశారు. కార్యక్రమంలో గర్భాపు సాయిశేఖర్, కోటి, ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'సమష్టి కృషితో ఇళ్ల స్థలాలు సాధిద్దాం'

డాబాగార్డెన్స్: సమష్టి కృషితో జర్నలిస్టుల సొంతింటి కల నెరవేర్చుకుందామని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జి.జనార్దనరావు, అధ్యక్షుడు బి.రవి కాంత్ పిలుపునిచ్చారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. సుమారు 800 మందికి పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు సభ్యులుగా చేరారు. తొలుత ఈ కార్యక్రమం కేవలం మూడు రోజుల్లోనే ముగించాలని భావించినా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరో రోజు పొడిగించి మంగళవారం ప్రక్రియ ముగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదుపరి కార్యాచరణను సభ్యులకు త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు. ఇప్పటికే సొసైటీ తరఫున వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి, కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వుండటం కలిసి వచ్చే అంశం అని పేర్కొన్నారు.

మోదీ నిరంకుశ పాలనకు మూల్యం చెల్లించక తప్పదు


దీక్షలో పాల్గొన్న జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు

సీతమ్మధార : మోదీ నిరంకుశ పాలనకు మూల్యం చెల్లించక తప్పదని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దీక్షలు 913వ రోజుకు చేరుకున్న సందర్భంగా పి. వెంకటరెడ్డి మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలన్న మోదీ ప్రభుత్వ నిర్ణయం వలన నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోతారన్నారు. నారాయణమ్మ, కనకరాజు, జె.లక్ష్మి, స్వర్ణభారతి స్టేడియం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

12న జీవీఎంసీ దుకాణాలకు బహిరంగ వేలం

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ జోన్–4 పరిధిలో దుకాణాలు, కల్యాణ మండపాలు, క్యాంటీన్‌కు ఈనెల 12న బహిరంగ వేలం వేయనున్నట్టు జోనల్ కమిషనర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 11 నుంచి 35వ వార్డు పరిధి స్ప్రింగ్‌రోడ్డులో గల డైక్స్‌ట్యాంక్ వాణిజ్య సముదాయంలో, 31, 35 వార్డుల పరిధిలోకి వచ్చే దుకాణ సముదాయాలు, 39వ వార్డు లక్ష్మీటాకీస్ సమీపాన పద్మానగర్ వాణిజ్య సముదాయంలో, 31వ వార్డులో, 37వ వార్డు రెల్లివీధి ఫిష్‌మార్కెట్ (రోడ్డు సైడ్)కు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్టు జోనల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు/సంస్థలు జోనల్ కార్యాలయంలో నిర్వహించనున్న వేలం పాటలో పాల్గొనాలని కోరారు. పూర్తి వివరాలకు జోన్–4 కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

పలు చోట్ల హోర్డింగ్‌ల తొలగింపు


ఆర్కే బీచ్ వద్ద హోర్డింగ్‌ను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

డాబాగార్డెన్స్ : నగరంలో ప్రధాన జంక్షన్లతో పాటు మెయిన్‌రోడ్లు, జాతీయ రహదారులు, ఐల్యాండ్ల వద్ద పెద్ద పెద్ద ప్రచార హోర్డింగ్స్ విచ్చలవిడిగా ఉన్నాయి. వాటిని తొలగించేందుకు జీవీఎంసీ శ్రీకారం చుట్టింది. 3, 4 జోన్ల పరిధిలో ప్రమాదకరమైన హోర్డింగ్‌లను మంగళవారం తొలగించారు. జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ పద్మజ నేతృత్వంలో ఈ తొలగింపు కార్యక్రమం చేపట్టారు. సుప్రీం కోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీ నిర్ణయాల మేరకు జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ఆదేశాలతో ఆయా జోన్ల పరిధిలో పాదచారులు, నడక మార్గంలో ప్రమాదకరమైన హోర్డింగ్‌లు తొలగించారు. జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన తొలగింపు కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడుని దర్శించుకున్న 'అందవరపు'


దొండపర్తిలో 108 అడుగుల గణనాథుడిని దర్శించుకుంటున్న సూరిబాబు తదితరులు

సీతమ్మధార : వై.ఎస్.జగన్ యువసేన ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి బృందం దొండపర్తి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన 108 అడుగుల భారీ గణనాథునికి విశేషంగా పూజలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, డైరెక్టర్ సకలాభక్తుల ప్రసాద్, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.